సాక్షి రంగారెడ్డి

శనివారం । 7 । అక్టోబర్ । 2023



అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. 8లో▸



ఆశ వర్కర్ల రాస్తారోకో

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఇబ్రహీం పట్నం ప్రధాన రహదారిపై ఆశ వర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. 8లో▸



ప్రాణం తీసిన మద్యం మత్తు

మద్యం తాగుతుండగా ఇద్దరు వ్యక్తుల మధ్య నెలకొన్న ఘర్షణ.. ఒకరి ప్రాణాన్ని బలి తీసుకుంది. మరొకరు గాయపడ్డారు. 8లో▸

న్యూస్‌రీల్

13 నుంచి గురుకుల క్రీడా పోటీలు



మైదానాన్ని పరిశీలిస్తున్న ప్రాంతీయ సమన్వయాధికారి శారద

మొయినాబాద్: సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ప్రాంతీయ స్థాయి క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని గురుకులాల ప్రాంతీయ సమన్వయాధికారి శారద అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు గురుకులంలో నిర్వహించనున్న పోటీలకు సంబంధించి ఏర్పాట్లను శుక్రవారం ఆమె పరిశీలించారు. క్రీడాపోటీల నిర్వహణపై వివిధ గురుకులాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 11 సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఈ నెల 13 నుంచి 16 వరకు చిలుకూరు గురుకులం క్రీడా మైదానంలో పోటీలు ఉంటాయని తెలిపారు. 11 గురుకులాల నుంచి మొత్తం 955 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారన్నారు. నాలుగు రోజుల పాటు చిలుకూరు గురుకులంలోనే విద్యార్థులు ఉంటారని.. వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీడీలు సమన్వయంతో పోటీలను విజయవంత చేయాలన్నారు. ఆమెవెంట వికారాబాద్ డీసీఓ అపర్ణ, చిలుకూరు ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ప్రాంతీయ క్రీడాధికారి ఉదయ్‌భాస్కర్, చిలుకూరు పీడీ ఆదిబాబు తదితరులు ఉన్నారు.

ప్రతి ఇంటికీ 'మిషన్ భగీరథ'



నీటి ట్యాంకును పరిశీలిస్తున్న డీఈ మోహన్‌రెడ్డి, నాయకులు

కడ్తాల్: మండల కేంద్రంలో ప్రతి ఇంటికీ సక్రమంగా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నట్లు మిషన్ భగీరథ డీఈ మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సాయిరాంనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన లక్ష లీటర్ల సామర్థ్యం గల మిషన్ భగీరథ నీటి ట్యాంకును స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కడ్తాల్ పట్టణ అవసరాలకు అనుగుణంగా నీటి ట్యాంకును నిర్మించడం జరిగిందని తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రారంభిస్తారని చెప్పారు. కార్యక్రమంలో డీఈ సందీప్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ హవా

- మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్
- కాంగ్రెస్‌లో చేరిన డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరిన డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి

తాండూరు: సీఎం కేసీఆర్‌కు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో గండం పొంచి ఉందని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీమంత్రి మాట్లాడారు. పక్షం రోజులుగా సీఎం కేసీఆర్ బయట కనిపించడం లేదని, కొడుకు, అల్లుడు కలిసి ముఖ్యమంత్రిని ఎందుకు బయటకు రానియ్యడం లేదని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో హస్తం హవా కొనసాగుతోందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆ తరువాత 6 గ్యారంటీ స్కీమ్‌లు అమలు చేస్తామని పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఎన్నికల హామీల అమలులో ఘోరంగా విఫలమైనట్లు తెలిపారు. నేటికీ కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధే కనిపిస్తోందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అలీం, తాండూరు పట్టణ అధ్యక్షుడు హబీబ్‌లాల, నాయకులు తిరుపతిరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్వయంగా వడ్డిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డి



పథకం ప్రారంభం తర్వాత భుజిస్తున్న విద్యార్థులు

ఉపాహారం.. స్కూలంతా సంబరం

అట్టహాసంగా సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీంకు శ్రీకారం

- ప్రారంభించిన మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డి
- స్వయంగా విద్యార్థులకు వడ్డించి.. తినిపించి..
- ఆయా నియోజకవర్గాల్లో ప్రారంభించిన ఎమ్మెల్యేలు
- ఎటు చూసినా సందడి వాతావరణం

సాక్షి, రంగారెడ్డిజిల్లా/తుక్కుగూడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీం ప్రారంభం శుక్రవారం జిల్లాలో అట్టహాసంగా కొనసాగింది. తుక్కుగూడ మున్సిపల్ పరిధిలోని రావిర్యాల ప్రభుత్వ పాఠశాల వేదికగా మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డి పథకానికి శ్రీకారం చుట్టారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవాలు చేశారు. జిల్లా అంతటా సందడి వాతావరణం నెలకొంది. రావిర్యాలలో మంత్రులు ముందుగా సర్వసతి విగ్రహానికి పూజలు చేసి విద్యార్థులతో కలిసి బెలూన్లు ఎగురవేశారు. అనంతరం మనఊరు–మన బడి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సభ వేదికపై జ్యోతిప్రజ్వలన చేసి పథకాన్ని ప్రారంభించారు. ఉపాహారం మెనూ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు ఉపాహారం తినిపించి వారితో కలిసి ముచ్చటిస్తూ బ్రేక్‌ఫాస్ట్ చేశారు. పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

మానవీయ కోణంలో ఆలోచించి..

ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారికి చదువుపై ఏకాగ్రత పెంచే దిశగా చేపట్టడమే పథకం ఉద్దేశమని తెలిపారు. పంచాయతీ రాజ్, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖల సమన్వయంతో పథకాన్ని అమలు చేస్తున్నట్టు చెప్పారు. పాఠశాల పని దినాల్లో ప్రతి రోజు మెనూ ప్రకారం.. నాణ్యతతో కూడిన బ్రేక్‌ఫాస్ట్ అందించాలని, శుచి శుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీలు రంజిత్‌రెడ్డి, బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి కరుణ, డైరెక్టర్ దేవసేన, కలెక్టర్ హరీశ్, డీఈఓ సుశీంధర్‌రావు, మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధు మోహన్, కమిషనర్ బి.వెంకట్రామ్, వైస్ చైర్మన్ బి.వెంకట్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



దండుమైలారంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

కడుపు నిండా బువ్వుంటేనే..

ఇబ్రహీంపట్నం: కడుపు నిండా బువ్వ ఉంటేనే చదువుకున్న చదువు బుర్రకు పడుతుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దండుమైలారం ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం అందజేయడం సంతోషకరమైన విషయమన్నారు. విద్యార్థుల తరపున సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు వడ్డించి వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఎంపీపీ కృపేశ్, సర్పంచ్ మల్లీశ్వరి, మండల విద్యాధికారి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంకు కృతజ్ఞతలు

ఉదయం విద్యార్థులు ఉపాహారం తీసుకోవడం ద్వారా వారికి చదువుపై శ్రద్ధ పెరుగుతుంది. రూ. 400 కోట్లతో పథకాన్ని రూపొందించి.. అమలు పరుస్తున్నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, మా తరపున కృతజ్ఞతలు.

– డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎంపీ, చేవెళ్ల

ఆలోచన అభినందనీయం

విద్యార్థులకు ఉదయం ప్రభుత్వ పాఠశాల్లో ఉపాహారం అందించే ఆలోచన అభినందనీయం. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి పథకాలను తీసుకురాలేదు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయి.

– తీగల అనితారెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్

విద్యార్థులకు వరం

ఉపాహార పథకం నిరుపేదలకు వరం. ఉదయాన్నే లేవడం.. ఇంట్లో పనులు చక్కబెట్టకోవడం.. పిల్లలను స్కూలుకు రెడీ చేయడంతోనే సరిపోతుంది. వారికి టిఫిన్ చేసి పెట్టేసరికి సమయం మించిపోతుంది. ఈ పథకంతో పిల్లల ఆకలి బాధ తీరినట్టే.

– అనిత, పేరెంట్, రావిర్యాల

చిన్నారులకు టీకాలు తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వర్ రావు

తుర్కయంజాల్: వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విధిగా నిర్వహించి అర్హులైన చిన్నారులకు తప్పక ఇప్పించాలని, వారి ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వర్ రావు సిబ్బందిని ఆదేశించారు. మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమంలో భాగంగా రెండు నెలలుగా ఐదేళ్లలోపు పిల్లలకు గతంలో ఏవైనా టీకాలు తీసుకోని వారిని గుర్తించి ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 9 నుంచి 14వ తేదీ వరకు టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా బస్తీలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాల్లోని పిల్లలకు సకాలంలో టీకాలు తీసుకోరని.. అలాంటి వారిని గుర్తించాలని సూచించారు. గత జూలైలో 2,204 మంది చిన్నారులు, 484 మంది గర్భిణులకు టీకాలు ఇవ్వగా, ఆగస్టులో 3,373 మంది పిల్లలకు, 569 మంది గర్భిణులకు టీకాలు ఇచ్చినట్లు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.స్వర్ణ కుమారి తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు మేలు



షాబాద్‌లో పత్తిపంటను పరిశీలిస్తున్న గీతారెడ్డి తదితరులు

షాబాద్: పంటలకు తెగుళ్లు రాకుండా రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి అన్నారు. మండలంలోని చెర్లగూడ, ఎర్రోనిగూడ, మల్లారెడ్డిగూడ, కుమ్మరిగూడ, ముద్దెంగూడ, కేశంగూడ, ఎల్గొండగూడ, షాబాద్ గ్రామాల్లో రైతులు పండిస్తున్న పత్తి, వరి, కంది పంటలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి పంట ప్రస్తుతం గింజల దశలో ఉందని.. తెగుళ్లు రాకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఏవో వెంకటేశం, ఏఈవో రాజేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

తప్పుల తడక

- ఓటర్ల జాబితాలో తప్పిదాలెన్నో..
- డబుల్ ఓటర్ల నుంచి.. మృతుల ఓట్ల తొలగింపు.. చిరునామా, పేర్లు, వయసు నమోదు వరకు అన్నీ దోషాలే..
- పరిశీలించి, సరి చేస్తామన్న కలెక్టర్ హరీశ్

సాక్షి, రంగారెడ్డిజిల్లా: ఎన్నికల నోటిఫికేషన్‌కు రంగం సిద్ధమైంది. మరో నాలుగైదు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఓటర్ల జాబితాను సిద్ధం చేయడంలో అధికారుల నిర్లక్ష్యం బహిర్గతమైంది. బుధవారం విడుదల చేసిన తుది ముసాయిదాను పరిశీలిస్తే తప్పుల తడకగా నిర్ధారణ అయింది. నియోజకవర్గాల వారీగా డబుల్ ఓటర్లు, మృతుల ఓట్ల తొలగింపు విషయంలోనే కాదు.. చిరునామా, పేర్లు, వయసు నమోదులోనూ తప్పులు దొర్లాయి. ఈ అంశాన్ని సాక్షి ప్రతినిధి జిల్లా ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్న తప్పులను మరోసారి పరిశీలించి, సరి చేస్తామని కలెక్టర్ హరీశ్ చెప్పారు.

రెండు జాబితాలు.. వేర్వేరు అంకెలు

తొలుత విడుదల చేసిన తుది ముసాయిదాలో జిల్లా వ్యాప్తంగా ఎనిమిది నియోజకవర్గాల్లో 33,56,056 మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించింది. ఆ తర్వాత ఓటర్ల వయసు వారీగా విడుదల చేసిన జాబితాలో మొత్తం ఓటర్ల సంఖ్య 33,55,274గా పేర్కొంది. ఒకే విభాగం నుంచి ఒకేరోజు విడుదలైన రెండు జాబితాల్లో వేర్వేరు అంకెలు ఉండటం విశేషం.



కేవలం నియోజకవర్గాల వారీగా నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య విషయంలోనే కాదు చిరునామా, పేరు, వయసు వంటి వివరాల నమోదులోనూ తప్పిదాలు తేటతెల్లమయ్యాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులు ఎక్కువ. వీరు స్వయంగా ఓటరు దరఖాస్తు ఫాంను నింపలేరు. కొత్తగా ఓటు నమోదు ప్రక్రియలో గ్రామ కార్యదర్శి, ఇతర సిబ్బంది కీలకంగా వ్యవహరిస్తుంటారు. ఓటరు పేరు, చిరునామా, వయసు నమోదు విషయంలో వారి నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. వందేళ్లు బతకడం చాలా అరుదు. జిల్లాలో వందేళ్లకుపైగా వయసున్న ఓటర్లు 532 మంది ఉన్నట్లు జాబితాలో ప్రకటించడం విడ్డూరం.

డోర్ టు డోర్ సర్వేపై సందేహాలెన్నో..

ప్రభుత్వ సిబ్బంది ఇటీవల డోర్ టు డోర్ తిరిగి ఓటర్ల జాబితా నమోదుపై సర్వే చేపట్టినట్లు జిల్లా ఎన్నికల కమిషన్ చెబుతోంది. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా 3,33,991 డబుల్ ఓట్లు ఉన్నట్లు గుర్తించి, వీటిలో 1,73,454 ఓట్లు రిటర్న్, మరో 1,57,000 ఓట్లు తొలగించినట్లు పేర్కొంది. తొలగించిన ఓట్లలో 6,800 మంది మృతులు ఉన్నట్లు పేర్కొంది. నిజానికి ఆయా మృతుల వివరాలు ఎన్నికల కమిషన్ వద్ద లేకపోవడం కూడా ఆందోళనకు గురి చేస్తోంది. ఇదే కారణంతో జాబితా నుంచి సదరు ఓటును తొలగించేందుకు అధికారులు సైతం వెనుకాడుతుండటం విశేషం. ఒకే ఇంటి నంబర్‌పై పది ఓట్లకు మించి ఉన్న ఓట్లపై సర్వే చేసినట్లు చెబుతున్నా డోర్ టు డోర్ సర్వే చేసిన దాఖలాలు లేవు. క్షేత్రస్థాయిలో అలాంటి సర్వేలు ఎక్కడ జరగలేదనే విమర్శలు లేకపోలేదు.

కష్టించి.. పోలీసు కొలువు సాధించి

- కానిస్టేబుల్ ఉద్యోగాలకు పలువురి ఎంపిక
- మంచాల మండలం నుంచి 76 మంది
- పెద్దఅంబర్‌పేట నుంచి అన్నదమ్ములు

మంచాల: ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీసుకానిస్టేబుల్ ఉద్యోగాల్లో మారుమూల ప్రాంతమైన మంచాల మండలం నుంచి 76 మంది ఉద్యోగాలు సాధించారు. వీరిలో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారే. ఒక్క మంచాల గ్రామం నుంచే 17 మంది ఎంపిక కావడం విశేషం. ఆరుట్ల పంచాయతీ పరిధిలో 11 మంది ఉద్యోగాలు సాధించారు. ఆగాపల్లి నుంచి నలుగురు, బండలేమూర్ నుంచి నలుగురు, అజ్జిన తండా నుంచి ఇద్దరు, చెన్నారెడ్డిగూడ నుంచి ఇద్దరు, లోయపల్లి నుంచి నలుగురు, ఎల్లమ్మ తండా నుంచి ముగ్గురు, బోడకొండ నుంచి ఐదుగురు ఉన్నారు. సత్తి తండా నుంచి ఇద్దరు, కొర్రం తండా నుంచి ఇద్దరు, చీదేడ్ నుంచి ముగ్గురు, రంగాపూర్ నుంచి ముగ్గురు, వెంకటేశ్వర తండా నుంచి ఒకరు చొప్పున ఎంపికయ్యారు. లింగంపల్లి నుంచి ఒకరు, నోముల నుంచి ఇద్దరు, తిప్పాయిగూడ నుంచి ముగ్గురు, తాళ్లపల్లి గూడ నుంచి నలుగురు, చిత్తాపూర్ నుంచి ముగ్గురు చొప్పున ఉన్నారు.



అన్నదమ్ములు పృథ్వీధర్‌రెడ్డి, శరత్‌చంద్రారెడ్డిని సత్కరించిన కౌన్సిలర్ చల్లూరి మురళీధర్‌రెడ్డి

అన్నదమ్ముల ఎంపిక

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం 9వ వార్డుకు చెందిన కర్తాల కృష్ణారెడ్డి, సుజాత దంపతుల ఇద్దరు కుమారులు పృథ్వీధర్‌రెడ్డి, శరత్ చంద్రారెడ్డి కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. స్థానిక వార్డు కౌన్సిలర్ చల్లూరి మురళీధర్‌రెడ్డి శుక్రవారం వారిని అభినందించి సత్కరించారు.

సంతోషంగా ఉంది



మాది మధ్యతరగతి కుటుంబం. కష్టపడి చదివాను. పోలీసు ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉంది. పట్టుదలతో మరింత కష్టపడి ఉద్యోగంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటాను.

– చెనమోని సందీప్, మంచాల, ఏఆర్ కానిస్టేబుల్

కష్టానికి ఫలితం



మాది నిరుపేద కుటుంబం .రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. కష్టపడి చదివాను. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాను. చాలా ఆనందంగా ఉంది.

– కుండె పల్లవి, మంచాల, సివిల్ కానిస్టేబుల్

గులాబీ జెండా ఎగరేస్తాం

- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

తలకొండపల్లి: కల్వకుర్తిలో నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని దేవకీ గార్డెన్‌లో శుక్రవారం ఎంపీపీ నిర్మల అధ్యక్షతన గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు గుర్తు చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.55 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలో లక్షా 50 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని చెప్పారు. ఇప్పటివరకు పార్టీ పదవులు అనుభవించిన ఓ నాయకుడు పార్టీ మారి ద్రోహం చేశాడని.. అలాంటి విశ్వాసం లేని నాయకులకు ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పాల్పడుతోందని, బీజేపీ మాటలతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు డిపాజిట్ రాకుండా చేయాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తి నుంచి 30 వేల మెజార్టీతో గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మిషన భగీరథ వైస్ చైర్మన్ వెంకటేశ్ మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ తలకొండపల్లి మండలానికి 1,300 గృహలక్ష్మి ఇళ్లను మంజూరు చేశారని తెలిపారు. సీఎంతో పాటు, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీలు 60 ఏళ్లలో చేయని అభివృద్ధిని, పదేళ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారని పేర్కొన్నారు. అనంతరం 1,300 లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఇళ్లు లేని నిరుపేదలకు స్థలాలకు సంబంధించిన పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షుడు నర్సింహ, సర్పంచ్ లలిత, ఎంపీటీసీ హేమరాజు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శంకర్, మార్కెట్ డైరెక్టర్ రమేష్‌నాయక్, ఎంపీడీఓ శ్రీకాంత్, తహసీల్దార్ రాంగారావు పాల్గొన్నారు.



గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

నేడు అనీస్-ఉల్-గుర్బా ప్రారంభం

- రూ.20 కోట్లతో ఏడంతస్తుల భవన సముదాయం
- 600 మంది అనాథ పిల్లలకు ఆశ్రయం
- ప్రారంభించనున్న కేటీఆర్

సాక్షి, సిటీబ్యూరో: నాంపల్లిలో పునర్నిర్మించిన వందేళ్ల అత్యంత పురాతన అనాథ శరణాలయం అనీస్-ఉల్-గుర్బా నూతన భవన సముదాయాన్ని శనివారం మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. సుమారు రూ.20 కోట్లతో 4,500 చదరపు గజాల స్థలంలో నిర్మించిన ఏడంతస్తుల భవన సముదాయం సుమారు 600 మంది విద్యార్థులకు ఆశ్రయం కల్పించనుంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం మైనారిటీ సంక్షేమం, నిరుపేద, అనాథ పిల్లల విద్యాభాసం కోసం అనీస్-ఉల్- గుర్బా ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా భావించింది. 2017లో శిథిలావస్థకు చేరిన అనాథాశ్రమాన్ని కూల్చివేసి మరింత కొంత భూమి సేకరించి ఆధునిక మోడల్‌లో నూతన భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. ఆరేళ్లలో పూర్తి చేసుకున్న భవన సముదాయం మంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానుంది.

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తో సాధ్యం

ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ

MBA/B.Ed
Seats are available with or without entrance
SHADNAGAR
✆: 9866958815 9392639172


గడప గడపకు కాంగ్రెస్‌లో పాల్గొన్న కొమ్ము కృష్ణ

నందిగామ: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ అన్నారు. నందిగామలో శుక్రవారం గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆరు గ్యారంటీ పథకాలకు ఎంతో మంది ఆకర్శితులవుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన వెంటనే ఆరు గ్యారెంటి పథకాలను అమలు చేసితీరుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతికి అడ్డుకట్టా వేయాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఉమ్మెంతాల అంతయ్య, జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్ నరసింహా, వెంకట్ రెడ్డి, బాలమణి, బాల్‌రాజ్, శివ, యాదగిరి, సుమన్, నవీన్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT :: AT L B NAGAR
G W.O.P.NO. 86 OF 2023
BETWEEN :-
SRI CHIRUMAMILLA SRIDHAR ...PETITIONER
AND
1. SMT JYOSTHNA
2. ALL CONCERNED ...RESPONDENTS
To,
ALL CONCERNED
PUBLIC NOTICE
That the general public is hereby informed that the above named pettioner, who is the guardian/ father of baby Baby Chirumamilla Eshitha, filed above GWOP No.86 OF 2023, on the file of Hon'ble Prl District Judge, Ranga Reddy District, At: LB Nagar, against respondents and all concerned, seeking a permission from the Hon'ble court to alienate the scheduled property, which is belongs to said Baby Chirumamilla Eshitha.
If anyone has got any objection to the said permission to alienation of said property of Baby Chirumamilla Eshitha, then such person or persons shall appear before this Hon'ble court on 12-10-2023 with their written objections with all relevant documents upon which such claim is based of receipt of this notice. Otherwise, it is deemed to no objection in this regard, thereafter, no such objection will be considered. The said petition is posted on 12-10-2023 for appearance of any claimants.
SCHEDULE OF PROPERTY
all that the agro Farm land bearing no G1172 &1173, admeasuring Ac 0-8.2644 Guntas or 0.08361 hectors in Pragathi Green Heights in sector 'G' Survey Number 29D, 29C, 29A, 29B, 30A, 30D, 41AA, 41A/1, 41/A2, 32AA, 32A, 32E, 32, 32EE, 15, 28E, 40AA, 40/40/40/, 40/40/40/, 31EE, 31AA, 33A, 33AA, 33 E, 33EE, 31E, 31/1, 31/1/1,31, 27/ ,28/1 situated at Golla pally village, and Gram panchayath, Chevella Mandal, Ranga Reddy district bounded as follows:- NORTH: Agriculture Farm land bearing No.G1174, SOUTH: Agriculture Farm land bearing No.1171, EAST: ROAD, WEST: Agriculture Farm land bearing No. G1160 &1161day of 2023.
By Order of the Court.
T. NAGI REDDY, SWARNALATA
Advocates
H.No. 3-142/3/9, Plot No.166 South Part, Road No.6, Seven Hills Colony, Nandhi Hills, Balapur Mandal, Hyderabad-500097. Ph: 9392040211, 8790743756

సంప్రదాయానికి పత్రీక బతుకమ్మ

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి
- రావిర్యాలలో బతుకమ్మ చీరల పంపిణీ

తుక్కుగూడ: బతుకమ్మ సంస్కృతీ, సంప్రదాయానికి పత్రీకని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల వార్డు కార్యాలయంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేత కార్మికులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల తదితర ప్రాంతాల్లోని నేతన్నలతో వీటిని తయారు చేయిస్తున్నారన్నారు. ప్రతీ ఏడాది రాష్ట్రంలో సుమారు కోటి మంది మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా 1 కోటి 2 లక్షల చీరలను చౌకధర దుకాణాల ద్వారా అంద జేస్తున్నామన్నారు. జిల్లాలో 4లక్షల 29వేల చీరల పంపిణీ చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధు మోహన్, కమిషనర్ బి.వెంకట్రామ్, వైస్ చైర్మన్ భవానీ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు శివకుమార్, లావణ్య, రవి నాయక్, సుమన్, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


రావిర్యాలలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్

నందిగామ: రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. నందిగామలోని అంబాపురం చెరువులో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్ వెంకట్‌రెడ్డితో కలిసి శుక్రవారం చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం వారు ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. అదే విధంగా రజకుల సంక్షేమానికి ఉచితంగా విద్యుత్ సరఫరా, నాయీబ్రాహ్మణులకు హెర్‌కటింగ్ షాపులకు ఉచితంగా విద్యుత్, కురుమ యాదవులకు గొర్రెల పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. లక్ష మూడువేల చేప పిల్లలను చెరువులో వదిలినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు రాంబాబు, యాదయ్య, మల్లేష్, శివ, మనోహర్, రాజేశ్, శ్రీకాంత్, రామచంద్రయ్య, దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


చేప పిల్లలను వదులుతున్న గణేశ్, వెంకట్ రెడ్డి

శేఖర్‌రెడ్డికి సనాతన ధర్మప్రవర్తన బిరుదు

షాబాద్: అసిస్టెంట్ ప్రొఫెస్ శేఖర్‌రెడ్డికి సనాతన ధర్మవర్తన బిరుదును అందజేశారు. సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ తిరుపతి, ఆచార్య జీఎస్ఆర్ కృష్ణమూర్తి, తెలుగు కళావేదిక సాహిత్య సంస్కృత సంస్థ కార్యదర్శి డాక్టర్ సుమనశ్రీ,, పిటిజివి రంగాచార్యులు అభినందించారు. శుక్రవారం చర్లగూడ గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెస్ శేఖర్‌రెడ్డి సనాతన ధర్మప్రవర్తన బిరుదు అందుకున్న సందర్భంగా గ్రామస్తులు ఆయనను అభినందించారు. రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం (సెంట్రల్ యూనివర్సిటీ) తిరుపతి తెలుగు కళావేదిక సాహిత్య సంస్కృత సంస్థ తిరుపతి సంయుక్త ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీలో భారతీయ భాషా కవి సమ్మేళనం నిర్వహించారు. ధర్మం అను అంశంపై అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్‌రెడ్డి కవితకు ముగ్దులైన ఆ సంస్థ వారు అతడికి బిరుదును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. శేఖర్‌రెడ్డికి బిరుదు రావడంతో చర్లగూడ వినాయక సేవాసమితి యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు రాజేందర్ రెడ్డి, రాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.


సనాతన ధర్మప్రవర్తన బిరుదు అందుకుంటున్న శేఖర్‌రెడ్డి

అనారోగ్యంతో దివిటి అంజయ్య మృతి


అంజయ్య (ఫైల్)

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంకు చెందిన టీడీపీ నాయకుడు దివిటి అంజయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. దివంగత ఎన్టీఆర్ వీరాభిమానిగా టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో పనిచేశారు. టీడీపీ టౌన్, మండల స్థాయిలో వివిధ విభాగాల్లో పార్టీ పదవులు నిర్వహించారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు. ఆయన మృతిపై జలమోని రవీందర్, జక్క రాంరెడ్డి, భూసాని ప్రభాకర్‌తోపాటు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

ఆస్పత్రికని వెళ్లిన వ్యక్తి అదృశ్యం


రామరాజు (ఫైల్)

ఇబ్రహీంపట్నం రూరల్: అనారోగ్యానికి గురైన వ్యక్తి ఆస్పత్రికి వెళ్లొస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. ఈ సంఘటన శుక్రవారం ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడలో నివాసం ఉండే పి రామరాజు మూడు నెలలుగా అనారోగ్యంతో ఉన్నాడు. ఈ నెల 2వ తేదీన కామినేని ఆస్పత్రికి వెళ్తున్నానని చెప్పి అదృశ్యమయ్యాడు. అతని రెండు ఫోన్లు స్విచ్ ఆఫ్‌లో ఉన్నాయి. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బంధువుల ఇంటి వద్ద, చుట్టుపక్కల వెతికినా అతని ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గన్‌మెన్‌పై చేయి చేసుకున్న హోం మంత్రి

అమీర్‌పేట: సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన హోంశాఖ మంత్రి మహమూద్ అలీ గన్ మెన్‌పై చేయి చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహమూద్ అలీ వచ్చిన సమయంలో మంత్రి తలసాని వేదికపై మాట్లాడుతున్నాడు. వేదిక పైకి హోం మంత్రి రాగానే తలసాని ఆయన వద్దకు వెళ్లాడు. తలసానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆలింగనం చేసుకున్న హోం మంత్రి వెనక ఉన్న గన్‌మెన్‌ను బొకే, శాలువా ఏదని ప్రశ్నించాడు. మరో వ్యక్తి తీసుకుని వస్తున్నాడని చెప్పడంతో మరి నీవేం చేస్తున్నావంటూ ఆగ్రహంతో చెంప చెల్లుమనిపించాడు.

హోం మంత్రిపై పోలీసులకు కాంగ్రెస్ నేత ఫిర్యాదు

గన్‌మెన్‌పై చేయి చేసుకున్న హోంశాఖ మంత్రిపై కేసు నమోదు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు బక్క జడ్సన్ శుక్రవారం సాయంత్రం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు తెలిపారు.

పరువు హత్య కేసులో నిందితులకు యావజ్జీవ శిక్ష

చైతన్యపురి: సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం సృష్టించిన పరువు హత్య కేసులో నిందితులకు రికార్డు టైంలో శిక్ష ఖరారైనట్లు ఎల్‌బీనగర్ డీసీపీ సాయిశ్రీ తెలిపారు. సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం ఎల్‌బీనగర ఏసీపీ జానకిరెడ్డి, అప్పటి ఎల్‌బీనగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి తదితరులతో కలిసి డీసీపీ వివరాలు వెల్లడించారు. తన సోదరి అశ్రిన్ సుల్తానా మతం మార్చుకుని నాగరాజు అనే వ్యక్తిని వివాహం చేసుకుందని కక్ష కట్టిన సయ్యద్ మోబిన్ అహ్మద్ తన బావ మహ్మద్ మసూద్‌తో కలిసి గత సంవత్సరం మే నెల 4న సరూర్‌నగర్ పరిధిలో నాగరాజును రాడ్లు, కత్తులతో దాడి చేసి హత్య చేశారు. ప్రత్యక్ష సాక్షులు, టెక్నికల్‌గా సాక్ష్యాలను అప్పటి ఏసీపీ శ్రీధర్‌రెడ్డి సారథ్యంలో సేకరించి కోర్టుకు సమర్పించామన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసు విచారించాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. న్యాయమూర్తి రికార్డు టైంలో నిందితులిద్దరికి యావజ్జీవ శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారన్నారు. నిందుతులకు శిక్షపడేలా చేసిన ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, అప్పటి సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సీతారాం, ఎస్ఐ శ్రీనివాసులు, ఏఎస్ఐ ప్రభాకర్‌లను డీసీపీ అభినందించారు.

ఫ్రీజ్ చేసిన అకౌంట్లలో రూ.100 కోట్లు

గచ్చిబౌలి: రాష్ట్రవాప్తంగా సైబర్ క్రైం పై వచ్చిన ఫిర్యాదులతో ఫ్రీజ్ చేసిన బ్యాంక్ అకౌంట్లలో రూ.100 కోట్లు ఉన్నాయని, వాటిని త్వరలోనే బాధితులకు అందజేస్తామని సైబర్ క్రైం బ్యూరో ఎస్పీ విశ్వజిత్ కంభంపాటి తెలిపారు. శుక్రవారం సైబరాబాద్ కమిషనరేట్‌లో సైబర్‌క్రైం బాధితులకు రికవరీ నగదును సీపీ స్టీఫెన్ రవీంద్ర అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విశ్వజిత్ మాట్లాడుతూ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరగాళ్లు భారీ మొత్తంలో నగదును తీసుకున్నప్పుడు ఆలస్యం అయితే క్రిప్టో కరెన్సీకి మళ్లించే అవకాశం ఉందన్నారు. అలా చేసిన తరువాత రికవరీ చేసే వీలుండదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ క్రైం ఫిర్యాదులతో ఫ్రీజ్ చేసిన బ్యాంక్ అకౌంట్లలో రూ.100 కోట్ల నగదు ఉందని, అన్ని జిల్లాల పోలీసు అధికారులకు సమాచారం అందించామని, త్వరలోనే బాధితులకు అందజేయనున్నట్లు తెలిపారు. డబ్బులు ఇస్తామని ఎరవేసి పాస్ బుక్, డెబిట్ కార్డు, లింక్ చేసిన ఫోన్ నెంబర్ తీసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, అలా సహకరించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఆశ వర్కర్ల రాస్తారోకో

ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

ఇబ్రహీంపట్నం: తమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఇబ్రహీంపట్నం ప్రధాన రహదారిపై ఆశ వర్కర్లు శుక్రవారం రాస్తారోకో నిర్వహించి, బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 12 రోజులుగా తాము సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకుండా అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని యూనియన్ నేతలు మండిపడ్డారు. ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలతోపాటు పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కృష్ణ, బుగ్గరాములు, ఎల్లేశ్, నర్సింహ్మా, చంద్రకళ, మరియమ్మ, సుకన్య, మణెమ్మ, సునీత, లావణ్య, అమృత పాల్గొన్నారు.


సాగర్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేస్తున్న ఆశలు

ప్రాణం తీసిన మద్యం మత్తు

- వరుసకు అన్నదమ్ముల మధ్య ఘర్షణ
- ఆటోతో బైక్‌ను ఢీ కొట్టడంతో ఒకరు మృతి
- మరొకరికి తీవ్ర గాయాలు
- బాటసింగారంలో ఘటన

అబ్దుల్లాపూర్‌మెట్: మద్యం సేవిస్తుండగా ఇద్దరు వ్యక్తుల మధ్య నెలకొన్న ఘర్షణ.. ఒకరి ప్రాణాన్ని బలి తీసుకోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. మజీద్‌పూర్ పంచాయతీ బుడగజంగాల కాలనీలో నివాసముండే తూర్పాటి రామచందర్ (36), తూర్పాటి శ్రీశైలంలు వరుసకు అన్నదమ్ములు. ఇరువురూ కలిసి శుక్రవారం రాత్రి బాటసింగారం వైన్స్ వద్ద మద్యం సేవిస్తుండగా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో స్థానికులు వీరికి నచ్చజెప్పి బయటకు పంపించారు. ముందుగా శ్రీశైలం తన ఆటోలో బాటసింగారం వైపు బయలుదేరాడు. ఆ వెంటనే రామచందర్ తన ద్విచక్ర వాహనంపై అదే రూట్‌లో వెళ్తుండగా.. శ్రీశైలం తన ఆటోను వెనక్కి తిప్పాడు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న రామచందర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఘటనలో రామచందర్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటో బోల్తా పడగా శ్రీశైలంకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా ఇద్దరూ మద్యం మత్తులో ఉన్నట్లు నిర్ధారించుకున్నారు. రామచందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి, క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


సంఘటనా స్థలంలో బోల్తాపడిన ఆటో

చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రారంభం



సాక్షి, సిటీబ్యూరో: వస్త్ర ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన ప్యాట్నీసెంటర్ చందన బ్రదర్స్ ఆధ్వర్యంలో తుర్కయాంజల్ వేదికగా నూతనంగా ఏర్పాటు చేసిన షాపింగ్‌మాల్‌ను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రముఖ సినీతార అను ఇమాన్యుయేల్ శుక్రవారం ప్రారంభించారు. అధునాతన ఫ్యాషన్ హంగులతో వస్త్ర ప్రపంచంలో అంతర్జాతీయ షాపింగ్ అనుభూతిని కలపించేలా ఈ మాల్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత అల్లక సత్యనారాయణ మాట్లాడుతూ., అన్ని వర్గాలకు అనువైన విభిన్న రకాల వస్త్రాలు హోల్‌సెల్ ధరలకే లభిస్తాయన్నారు. ఈ మాల్ ఏర్పాటుతో దాదాపు 200 మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సినీతార అను ఇమాన్యుయేల్ అందమైన చీరలను ప్రదర్శిస్తూ సందడి చేశారు.

పటాన్‌చెరు-కోఠి లేడీస్ స్పెషల్ బస్సులు

సాక్షి, సిటీబ్యూరో: పటాన్‌చెరు–కోఠి మధ్య (రూట్ 222ఏ) ఉదయం, సాయంత్రం మహిళా ప్రయాణికుల కోసం రెండు లేడీస్ స్పెషల్ ట్రిప్పులు నడుపనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ నెల 9వ తేదీ నుంచి ఈ సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పటాన్‌చెరు–కోఠికి ఉదయం 8.41 గంటలకు బయలుదేరుతుంది. కోఠి–పటాన్‌చెరు లేడీస్ స్పెషల్ బస్సు సాయంత్రం 5 గంటలకు బయలుదేరుతుంది. ఈ బస్సులు లింగంపల్లి, ఆల్విన్‌కాలనీ, కొండాపూర్, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, ఎల్వీప్రసాద్ ఇన్‌స్టిట్యూట్, పంజగుట్ట, బంజారాహిల్స్ రోడ్ నెంబర్–1, మాసాబ్‌ట్యాంక్, లక్డీకాపూల్ తదితర ప్రాంతాల మీదుగా రాకపోకలు సాగిస్తాయి.

సాక్షి క్లాసిఫైడ్స్

Education
■ BA, B.Com, BSc, MA, M.Com, MSc, MBA, MCA, BLISC, MLISC Online Exams in December. Cont: 9502235920, 9440027497 [H-193216]

Real Estate
REAL ESTATE
■ హైదరాబాద్ అన్ని ఏరియాల్లో ఫామ్ ల్యాండ్ కి 1సం॥నికే, ఓపెన్ ప్లాట్‌కి 2 సం॥లకే, ఇళ్ళు/అపార్ట్‌మెంట్స్‌కి 3సం॥లకే రెట్టింపు బైబ్యాక్ లీగల్ ఎంఓయుతో Contact: 9618246446 [HA-552]

FLAT FOR SALE
■ Affordable 3BHK Flats Near Infosys, Pocharam, Possession Within 6 Months Gated Community Modern Amenities Visit Model Flats Call: 9700554544 [H-193215]
■ Flat for Sale, Fully Furnished 3BHK -1600 SFT-North Facing, 2nd Floor, HitechCity - Shilparamam, Contact: 9989993111. [H-193310]
■ Risalabazar Near Bolaram Rly Station 3BHK Dlx Flats 1450 sft Ready to move. GHMC Approved. Ph: 9949221299 [HA-1927]

HOUSE FOR SALE
■ Independent House with 3 shutters 150 Sq.yrds at Shad nagar for sale Cont: 9299008929, 6304851467 [HA-95208]
■ Independent & Duplex Houses for Sale With all Amenities @ BDL Colony, Sri Sainagar Colony, Badangpet, Balapur. Ph: 7601052262 [H-788832]

LAND FOR SALE
■ సెమి కమర్షియల్ 244 గజాల ప్లాటు (40x55) మహేశ్వరం మండల హెడ్‌క్వార్టర్స్‌కు అనుకొని ఉన్నది ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చును. DTCP ఫైనల్ అప్రూవల్ గజం: 11 వేలు. Ph: 9866521191 [H-788384]

PLOT FOR SALE
■ మీ బడ్జెట్‌లో 126ఎకరాల DTCP అప్రూవ్డ్ 30 నెలల వాయిదా పద్ధతిలో ప్లాట్ తీసుకున్న వారికి 2 గ్రాం గోల్డ్ ఫ్రీ. బుకింగ్ అమౌంట్ 36వేలు. Ph: 6309771255 [H-793461]
■ విజయదశమి ఆఫర్ రూ.4,999/- గజం @రాజాపేట్, యాదాద్రి. DTCP అప్రూవ్ లేఅవుట్ EMI సౌకర్యం కలదు. ఫోన్: 7730884948 [H-793359]

■ గజం కేవలం 620/- రూ: మాత్రమే, ఎర్రచందనం, ఫార్మ్‌ల్యాండ్స్, తక్కువ పెట్టుబడి అత్యధిక రాబడి ప్రకాశం కనిగిరి హైవేకు దగ్గర 9700676899, 9966459184 [H-781286]
■ షాద్‌నగర్ హైవే, శ్రీశైలంహైవేలో DTCP వెంచర్లో Open Plots కలవు, అన్ని డెవలప్‌మెంట్స్‌తో @ 8000/- to 15000/- వరకు. సంప్ర : 9949695027 [H-193309]
■ ఊటీ (ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్ హౌసెస్ మరియు విల్లాలు కట్టుటకు అమ్మబడును. Ph: 9500108888 [HA-30434]
■ Open Plot for Sale (Farm Land) 15 Min. Drive from Shamshabad near by MNC Companies Amazon, Microsoft, Katera & Many More @ Rs.5,500/- per Sq. Yd. Cont. Bharat Kumar. Ph: 9154992395. [HA-214]
■ Farm Plots Sale @ balanagar, Bangalore highway 302, 605 sq.yds price @3500/- Residential zone DTCP norms With plantation, Ph:7095112131 [HA-30566]

RENTAL WANTED
■ Wanted Agriculture land for 10 yrs/more on lease Agreement. 10km Shameerpet Surrounding. Ph: 7731856840 [HA-95220]

Services
BUSINESS SERVICE
■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788377]

BUSINESS OFFER
■ మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంట్లోనే షీరో హోమ్‌ఫుడ్ కిచెన్ ప్రారంభించి ప్రతినెలా స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై, Ph: 6309527444 [H-193256]
■ Running Burger/ Vadapav Store for Sale @ kondapur daily sale 20k Contact: 9959998092 [HA-29562]

PERSONAL CARE

LOST
■ I, V Sandeep Kumar, S/o. Late V Vaman Rao, My Original Document No: 1782/2003 of SRO Vallabnagar, lost on the 08-08-2023, while I was Travelling on Jagathgirigutta Surroundings. Anyone that found the pls Call: 9849067928 [HA-30757]

CHANGE OF NAME
■ అయితి అరుణ భర్త జీవన్ రామ్ అయితి, R/o. ఫ్లాట్ నం. 605, ఈడెన్-B, లోధా కాసా ప్యారడైస్, సనత్‌నగర్, హైదరాబాద్ అను నేను హైదరాబాద్ వద్ద 04-10-2023 తేదీ గల అఫిడవిట్ ప్రకారం నా పేరును అరుణ జాడగా మార్చుకున్నాను. [HA-30019]
■ I, Thathari Phanindra Kumar alias Thathare Phanindra Kumar S/o. Thathare Shiva Kumar, Residing at 1-2-48/30, Devi Prasad Bagh, Domalguda, Himayathnagar, Hyderabad, Telangana - 500029, have changed my name and shall hereafter be known as Phanindra Kumar Reddy Painինde. [HA-9055]

OLD AGE HOME
■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-189498]
■ శ్రీరామ ఓల్డ్ ఏజ్‌హోమ్ & హోమ్ కేర్ సర్వీసెస్ పక్షవాతంతో మంచాన వున్న ముసలివారికి, పేషెంట్లను మా హోమ్‌లో చేర్చుకోబడును 24గం. మీఇంటి వద్దనే ఉండి సేవ చేయుటకు (కేర్ టేకర్) స్త్రీ&పు॥లను పంపబడును. 8019779801, 9493725800 [HA-550]

Wanted
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీతం: 18K. Ph: 9640400073/ 9848571888 [HA-189337]
■ Realestate రంగంలో Work చెయటానికి Agents (Part/Full Time) కావలెను. Earn One Lakh Above Monthly. Ph: 8919833729/ 9867311198 [HA-3394]
■ ఆఫీసులో వర్క్ చేయుటకు స్త్రీలు కావలెను. తెలుగు, హిందీ రావలెను పార్ట్/ఫుల్ టైం కలదు మలక్ పేట్ టీవీ టవర్. Ph: 9605297995 [H-193255]
■ రామకృష్ణ హోంకేర్ సర్వీసెస్ (AP NO-1) VJA, HYD శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవ లకు వంట/ ఇంటి పని, బేబీ కేర్ వర్కర్స్ కావలెను భోజనం+వసతి+జీ :15-21 వేలు ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 86397 56217, 86397 56214 [B-1068138]
■ రాఘవి హోంకేర్ సర్వీస్ Govt Reg. పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, ANM, GNM, నర్సులు స్త్రీ/పు కా.జీ: 15-45 వేలు రూం + ఫుడ్ ఫ్రీ. సంప్ర: 8977842502 [HA-788830]

EXCITING OPPORTUNITY !
WE ARE HIRING !
BIKERS/DELIVERY BOYS IN HYDERABAD
SALARY: UP TO 35,000/- to 45,000/-
040-45206109

■ జంటనగరాలలో LIC అడ్వైజర్స్ కావలెను. కనీసం అర్హత 10th పాస్. కమీషన్ & కారు, ఇల్లు ఇంకెన్నో లాభాలు. లిమిట్ లేని ఆదాయం. సంప్రదించండి. Ph: 8919954217 [HA-553]
■ రియల్ ఎస్టేట్‌లో పార్ట్‌టైమ్ వర్క్ చేయడం ద్వారా మంచి ఆదాయం సంపాదించడం & ఫీల్డ్ వర్క్ లేకుండా కోట్లను సంపాదించడం అను అంశంపై ఉచిత శిక్షణ. Ph: 7036332956 [HA-95232]
■ ప్రకృతి ఇన్ ఫ్రా, హైదరాబాద్ బ్రాంచ్ నందు పనిచేయుటకు, టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ లీడర్స్, సోషియల్ మీడియా డిజిటల్ మార్కెటింగ్ చేయువారు కావలెను. Add: Flat No.301, Alacazar Plaza & Towers, Road No.1, Banjara Hills, Hyderabad, Telangana-500034, Land mark: Above Neeru's Emporio, ✆ 99669 27333. [T-4642]
■ Wanted Watchmen - Come Driver Married Rs 15000/- Free Accommodation at TNGOs Colony, Gachibowli. Ph: 8374511144 [HA-551]
■ Wanted Female Tele Callers for Repuled Health Insurance co. Salary 10K-12K Near Yousufguda, Secundrabad. Call: 8885045450 [H-189608]
■ Urgently Wanted Beautician, Hairstylist & Makeup artist. Experience 3 to 4 yrs for the New Salon & Spa (D Belle Lounge) at TNGos Cly, Phase 1, Gachibowli, Resumes to Ph: 9704473052, 6305953610 [HA-549]
■ Excelero Fintech Pvt. Ltd. Urgent Req. Telecallers/ CRO Inbound Process (15K-25K) & Backend Operations (15k-25k) min exp 3 yrs. Ameerpet. Ph : 9581089581 [H-193212]
■ Mumbai Based Ayurvedic Pharma Company Urgently Required Medical Representative ZSM/ RSM/ ASM/BDO (All Telangana) Accepted Salary What's UP. 8530124718. Email: gaharwarcompany@gmail.com. Mail your Resume with Photo [UA-669]

FACULTY TEACHERS
■ Wanted Teachers English & Maths for I to V & School Incharge, Sri Vasavi High School, Chintal Basthi, Ph: 9866620754 [H-189421]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453